జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 26,ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు







# కాప్రా సర్కిల్‌లో ... అక్రమ నిర్మాణాల దందా

### – సీజ్ నాటకమా? జోనల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారా?

కాప్రా, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి): ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం, కొంతమంది అధికారుల అవినీతి కారణంగా చట్టాల అమలు ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెండుసార్లు సీజ్... మళ్లీ అదే నిర్మాణం!**

పద్మశాలి టౌన్‌షిప్ సమీపంలోని భావన ఋషి ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారు. కాప్రా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది సీజ్ చేసినప్పటికీ, కొద్ది రోజులకే మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. ఇదే విషయంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది .స్థానికుల ఆరోపణల ప్రకారం, సెక్షన్ ఆఫీసర్ స్థాయి అధికారులు సీజ్ చర్యలను కేవలం తూతూ మంత్రంగా అమలు చేసి, తర్వాత

## సైబరాబాద్ లో ప్రజా పోలీసింగ్

### -ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు
### -ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం

2లో..






## తాళం దాచిన చోటే దొంగకు దొరికింది !

### జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు

కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో

4లో..

## ఇంటర్ పరీక్షల హంగామా,,



5లో..

### ఇంజనీర్లకు ఆచరణాత్మక వేదిక

## ఎంబాజా సే ఇండియా

- నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీలో పోటీలు షురూ
- బగ్గీ వాహనం ఆవిష్కరణ



# సైబరాబాద్ లో ప్రజా పోలీసింగ్

-ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు

-ప్రత్యేక పోలీస్ బృందాలతో విద్యార్థులకు సహకారం



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు .జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను





సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు.పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు సహాయక చర్యలు కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా పేట్‌బషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ విజయ్ వర్ధన్ బందోబస్తు సిబ్బందిని సమీక్షించి,పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారుపోలీసుల తక్షణ సాయానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాబా నగర్ డ్రైనేజీ సమస్యపై పర్యటించిన బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు సాయిజెన్ శేఖర్



**ఉప్పల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** నాచారం డివిజన్ బాబా నగర్ లో చాలా కాలంగా డ్రైనేజీ సమస్యలతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సమస్య పరిష్కరించకుండానే కొత్త సిమెంట్ రోడ్లు వేశారని స్థానికులు దీనా పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఈరోజు బాబా నగర్ లో సాయిజెన్ పర్యటించడం జరిగింది సమస్య ఉన్న అన్ని వీధుల్లో కలిసి తిరిగి చూడడం జరిగింది సమస్య పరిష్కారానికి తక్షణమే మ్యాన్ హోల్ టు మ్యాన్ హోల్ డీప్ క్లీనింగ్ చేసి సీటు తొలగించాలని అలాగే ఏవైనా ఆటంకం ఉంటే తక్షణమే రిపేర్ చేయించాలని డీజీఎం వేణుగోపాల్ కు ఫోన్ ద్వారా సూచించడం జరిగింది. అయినను సమస్య పరిష్కారం కానీ ఎడల తక్షణమే ఒక అడుగు డ్రైనేజీ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాబా నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు ఆచరణాత్మక వేదిక ఎంబాజా సే ఇండియా

- నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీలో పోటీలు షురూ

- బగ్గీ వాహనం ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** ఇంజనీరింగ్ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఎంబాజా సే ఇండియా 2026' పోటీలను పంజాగుట్ట అంజని టెక్ స్టూడియోలో నిర్వహించిన మీడియా సమావేశం ద్వారా హైదరాబాదులోని నర్సాపూర్ వద్ద ఉన్న బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో జరగనున్న ఆన్-గ్రౌండ్ ఈవెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. భారత్ పెట్రోలియం స్పీడ్ హై పెర్ఫార్మెన్స్ పెట్రోల్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ 19వ ఎడిషన్‌లో ఈ పోటీలలో ఉపయోగించే ప్రత్యేక 'బగ్గీ' వాహనాన్ని ఆవిష్కరించారు.విద్యార్థుల్లో ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా,ఆటోమోటివ్ రంగంలో ఉపాధి అవకాశాలకు అనుసంధానం చేయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశం.ఈ జాతీయ స్థాయి పోటీ విద్యార్థులకు తరగతి గది వెలుపల ఒక అద్భుతమైన అభ్యాస వేదికను అందిస్తుంది.ఒక ఆల్-టెర్రైన్ వెహికల్ (ఏటీవీ) తయారీలో ఎదురయ్యే సవాళ్ళు,రూపకల్పన,పారిశ్రామిక మెళకువలు ప్రత్యక్షంగా నేర్చుకోవడానికి ఈ పోటీ యువ ఇంజనీర్లకు ఒక గొప్ప అవకాశం. మూడు రోజుల ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థల నుంచి వచ్చే విద్యార్థి బృందాలు తమ ఆల్-టెర్రైన్ వెహికల్స్ రూపొందించడం, విశ్లేషించడం,తయారు చేయడం,రేసింగ్‌లో వాటి ప్రతిభను ప్రదర్శించడం చేయనున్నారు.ఈ పోటీలో పాల్గొనే వాహనాలను స్టాటిక్, డైనమిక్,ఎండ్యూరెన్స్ వంటి కఠినమైన పరీక్షల ద్వారా విశ్లేషిస్తారు.ఈ పోటీల ముగింపులో జరగనున్న నాలుగు గంటల 'డ్యూరబిలిటీ రన్'వాహన సామర్థ్యాన్ని, జట్టు పట్టుదలను పరీక్షించనుంది.అమెరికాలో ఎస్ఏఈ ఇంటర్నేషనల్ ద్వారా మినీ ఎంబాజా సే (ఎంబాజా సే) పేరుతో ప్రారంభమైంది.ఈ పోటీలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ సవాలుగా ఎదిగింది.భారతదేశంలో బాజా సే ఇండియా 2007లో కేవలం 27 బృందాలతో,ఒకే ఒక ఇంటర్నల్ కంబషన్ (ఐసీ) ఇంజిన్ విభాగంతో ప్రారంభమైంది.నేడు ఇది దేశవ్యాప్తంగా 200కు పైగా బృందాలు పాల్గొనే బహుళ-విభాగాల మొబిలిటీ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫారమ్‌గా విస్తరించింది. మారుతున్న సుస్థిర, ఇంటెలిజెంట్ మొబిలిటీ పరిష్కారాలకు అనుగుణంగా ఈ పోటీ ఇప్పుడు నాలుగు ప్రధాన విభాగాలలో జరుగుతోంది.ఎంబాజా సే (ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్), ఈబాజా సే (ఎలక్ట్రిక్),హెచ్ బాజా సే (హైడ్రోజన్/సీఎన్‌జీ), ఏబాజా సే (అటానమస్/స్వయంప్రతిపత్తి కలిగిన వాహనాలు). ఇంజిన్ల హోరు,సరికొత్త ఆవిష్కరణల మధ్య బాజా సే ఇండియా 2026 భారతీయ తదుపరి తరం ఇంజనీర్ల ప్రతిభను, పట్టుదలను,మొబిలిటీ రంగంలో అద్భుత సామర్థ్యాన్ని మరోసారి చాటి చెబుతుంది.భారతదేశంలో ఉన్న 51 ఇంజనీరింగ్ కళాశాలలు, 1600 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా ఎంబాజా సే ఇండియా 2026 కన్వీనర్ అలీ సయ్యద్ మాట్లాడుతూ... పరిశ్రమలలో విద్యార్థులకు అవకాశాలు కల్పించడంలో 'హెచ్ఆర్ మీట్' ప్రాముఖ్యతను వివరించారు.రిక్రూటర్లు నేరుగా పోటీదారులతో సంభాషించడానికి ఈ హెచ్ఆర్ మీట్ ఒక చక్కని వేదికను అందిస్తుందని పేర్కొన్నారు.దీనివల్ల కంపెనీలు నైపుణ్యం కలిగిన అభ్యర్థులను గుర్తించవచ్చని, అదే సమయంలో విద్యార్థులకు ఆటోమోటివ్ రంగంలోని కెరీర్ అవకాశాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ ప్రొఫెసర్ ౘ డీన్ (మెకానికల్ ఇంజనీరింగ్), ఎంబాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ వీ మురళీకృష్ణ, వీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ కాలనీ లో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్




**ఉప్పల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని కళ్యాణ్ పూరి ఇందిరానగర్ కాలనీలో ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, పెండింగ్ లో ఉన్న శాంక్షన్ కానీ మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాలనీవాసులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని వారు అధికారులు అనుకోవడం జరిగింది కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోకుండా జగన్ కాలనీ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఉపాధ్యక్షులు బాలకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, కాలనీ సభ్యులు రఫీ, రాము, సంజీవ్ లాలేష్ గౌడ్ భాను, శ్రీకాంత్, మహేష్, చిన్న , శ్యామ్ ,బాలు, బస్తీ వాసులు,అనిత, సుక్రీత,శోభా, లక్ష్మి, రాజేష్,అనిత, మొదలగువారు పాల్గొన్నారు.

## చిలుకూరు చెరువు పొంగిపోవడంతో రోడ్లు దెబ్బతిన్నాయి కల్వర్టు ఏర్పాటు చేయాలని తెలిపారు

- చిలుకూరు 1 వ కౌన్సిలర్ చదువు శ్రీలత రామచందర్ ముదిరాజ్

**మొయినాబాద్: ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలోని చిలుకూరులో గత ఏడాది చిలుకూరు చెరువు పొంగిపోవడంతో గ్రామంలోని ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. వర్షాకాలంలో చెరువు నీరు రోడ్డు మీదుగా ప్రవహించడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ కౌన్సిలర్ శ్రీలత రామచందర్ ముదిరాజ్ బుధవారం ఉదయం మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్‌ను కలిసి సమస్య కోసం వివరించారు,చిలుకూరు కుంట వద్ద ఒక కల్వర్టు నిర్మించి, చెరువు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నీరు నిల్వ కాకుండా కాలువలను గండిపేట చెరువుకు అనుసంధానం చేయాలని సూచించారు. సరైన కాలువలు లేకపోవడం వల్ల ప్రతి ఏడాది ఇదే సమస్య పునరావృతమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధి దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకుని రోడ్లను పునరుద్ధరించడంతో పాటు శాశ్వత పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కౌన్సిలర్ శ్రీలత రామచందర్ ముదిరాజ్ కోరారు. సమస్య పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం,



# గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం



**శేరిలిగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు,రాష్ట్ర,వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం,మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ వివరాలను యోగా గురువులు నూనె సురేందర్,వెంకటేష్ తెలియజేశారు.యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత,బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు.యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు.రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్,బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్,రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్,సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి,గాయత్రి, విజయ,రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి శాస్త్రవేతలు: రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుం దని కార్పొరేటర్ అన్నారు. శేరిలి ంగంపల్లి డివిజన్... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథ ులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం స్కౌట్స్ ఒ గైడ్స్ లో శిక్షణ పొందిన విద్యార్థులు కార్పొరేటర్ సమక్షంలో పారేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ.. విద్యార్థులు కూడా తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి పాటుప డేలా కష్టపడాలన్నారు. విద్యావకాశాలు, వసతులు ఎలా ఉన్నా.. గొప్ప స్థాయికి ఎదగాలన్నారు.అత్యంత పేద కుటుంబంలో పుట్టి చాలా కష్టపడి చదువుకుని రోల్ మోడల్ గా ఎదిగి, ఆ తరువాత దేశానికే రాష్ట్రపతి అయిన డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలా ం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి,శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య,పి.ఆర్.టి.యు టిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు బలవంత రెడ్డి,ఉదయ్ కుమా రి,కరుణ,కేశవరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థి విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందా

**- రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం**

**- ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వాలి**

**- ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసే ప్రతి జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి**

**- జర్నలిస్టులను అవమానించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు**

**- అక్రిడేషన్ ఇచ్చేవరకు ప్రభుత్వంపై జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఉద్యమించాలి**

**- మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా**



**మహేశ్వరం, ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)**జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా అన్నారు. సందర్భంగా తడక నర్సింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రిడిషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ కలిగిన కొన్ని పత్రికలకు, ఛానళ్లకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు కలిగిన అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్కులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అనేక పత్రికలకు ఇంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ విషయంలో వివక్ష చూపుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందని, దీనివల్ల ఎంతోమంది జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఆర్ఎన్ఐ, పీఆర్ఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందుకు జర్నలిస్టులకు అన్ని హక్కులు సాధించుకునే విధంగా మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్ని రకాలుగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు జర్నలిస్టు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి

# ఆహా ఏమి రుచి ఎక్కడ ఇది మహేశ్వరం జాతర రెస్టారెంట్ లో

**కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తాం**

**జాతర మల్టీ రెస్టారెంట్ లో భోజన ప్రియులను కనువిందు చేయడమే మా లక్ష్యం**

**జాతర మల్టీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్**





**మహేశ్వరం, ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)** ఆహా ఏమి రుచి ఎక్కడ ఇది మహేశ్వరం జాతర రెస్టారెంట్ లో భోజనం ప్రియులకు రుచికరమైన అన్ని రకాల వంటకాలతో భోజన ప్రియులను సంతోషపెట్టే విధంగా జాతర రెస్టారెంట్లో దొరుకుతుందని ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జాతర రెస్టారెంట్ ను ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ, అన్ని రకాలుగా రుచుకోరమైన వంటకాలు, మా రెస్టారెంట్ లో అన్ని రకాల బిర్యానీ మిల్స్ రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయని, మిల్స్ ఆర్డర్ పై సప్లై చేయబడును, మా రెస్టారెంట్ కు రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటుందని గోపాల్ నాయక్ అన్నారు. భోజన ప్రియులకు మా వద్దకు వచ్చే కస్టమర్లకు ఇంటి భోజనం ఉండేవిధంగా రుచికరమైన అన్ని రకాల వంటకాలతో కస్టమర్లు సంతోషపెట్టే విధంగా భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని నాణ్యమైన భోజనాలు రుచికరమైన వంటకాలతో కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఎప్పుడు ఒకే విధంగా ఉంటుందని కస్టమర్లను సంతృప్తి పరిచే విధంగా ఉంటుందని గోపాల్ నాయక్ అన్నారు. మహేశ్వరం గ్రామ ప్రజలు మహేశ్వరం కొచ్చేవారు ఎవరైనా సరే మా జాతర రెస్టారెంట్ కు వచ్చి భోజనం చేసి వెళ్లవలసిందిగా ఆయన కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం: బాలానగర్ బీజేపీ శ్రేణులు

**బాలానగర్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సమక్షంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్ కి చెందిన అత్తికారి మల్లేష్, అర్జున్, రాజులు, సురేందర్, బాలస్వామి ముదిరాజ్,కుమార్ గౌడ్, అనిల్, నాగరాజు,వినోద్ సాగర్,నాగరాజు సాగర్ బిజెపి పార్టీతీర్థం ఉచ్చుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల మధు ఆధ్వర్యంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు జీడిమెట్ల రమేష్, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కొత్తూరు రమేష్, శివరంజని, రూప, బల్విందర్ సింగ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు.ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2,ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు.సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో రానా (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), రాడో (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు.నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు,ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో,ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు.పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు.పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు,ప్రజా ప్రతినిధుల సమావేశాలు,యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు.ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం,మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు.నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి,కొకైన్,మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు.సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ,రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు.నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ తేజ 2024--25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు,హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు.పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ రీనా తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు.బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా,డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి.లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా,బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.



# తాళం దాచిన చోటే దొంగకు దొరికింది !

### జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ..

### నిందితుడి అరెస్టు




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :**బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.

**పోలీసుల వేట.. నిందితుడి అరెస్టు**

అదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు:జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్

### చారిత్రక నిర్ణయంతో 7 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ లు వారి కుటుంబ సభ్యులు 17 లక్షల మందికి ఆరోగ్య భరోసా



తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారికి నగదు రహిత చికిత్స పథకం అమలుకై టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్- నగదు రహిత చికిత్స పథకం, రూ.1.20 కోట్ల ప్రమాద కోట్ల మూలనిధితో పథకానికి నేపథ్యంలో అన్ని ఉద్యోగ వర్గాల చిరకాల వాంఛను నెరవేర్చారంటూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఎ. ఖాదర్ గార్లు గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని వారు కొనియాడారు. 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్స లను పొందే విధంగా ఉద్యోగులు, పెన్షనర్లకు అవకాశం లభించడం ఎంతో ఆనందదాయకం అని తెలిపారు. చారిత్రక నిర్ణయంతో 7 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు 17 లక్షల మందికి నగదు రహిత ఆరోగ్య భరోసా లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా కేబినెట్ మంత్రివర్యులకు, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, ఇట్టి ప్రయోజనాలను సాధించటంలో కృషి సలిపిన టి జి వో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బి.శ్యామ్ గార్కి నిండైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న, ట్రెజరర్ వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ , సంయుక్త కార్యదర్శులు డాక్టర్. క్రొత్త విద్యా సాగర్, శ్రీరామ్, సరస్వతి గారు పాల్గొన్నారు.

# అల్వాల్లో ఆర్టీసీ డ్రైవర్ల పై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్

### ప్రజల భద్రతే మా కర్తవ్యం : సీఐ శంకరయ్య







**అల్వాల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** ఆల్వాల్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు ముఖ్యంగా ఆర్టీసీ బస్ డ్రైవర్లపై మధ్యాహ్న సమయం లో నిర్వహించడం జరిగింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని (అరైవ్ లైవ్) కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు అల్వాల్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లకు అవగాహన కల్పించి, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ప్రయాణికులు కూడా డ్రైవర్ పై ఖచ్చితమైన అనుమానాలు వ్యక్తమైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని సీఐ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# 2026 వరల్డ్ అచివర్స్ అవార్డు ను అందుకున్న నాగరాజును అభినందించిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన ఐ ఎన్ టి యు సి, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు 2026 అందుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పార్టీ కార్యాలయంలో అవార్డు గ్రహీత కర్కనాగరాజు బండి రమేష్ ని బుధవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి పీజేఆర్ ఫౌండేషన్ కర్కనాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మికమైన వరల్డ్ అచివర్స్ అవార్డు 2026 రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్క నాగరాజుని అభినందించారు. దేశరాజధాని న్యూఢిల్లీ జనక్ పూరి హోటల్ హయత్ సెంట్రిక్‌లో జరిగిన కార్యక్రమం లో కర్కనాగరాజు కు అవార్డును భారత మాజీ క్రికెట్ ప్లేయర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ సర్వీస్, ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారని వారు తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ ముందు ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలి వారు నాగరాజు కి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కర్కపెంటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, తూము మనోజ్ కుమార్ , సంజీవరావు,సతీష్ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రుచులు అండ్ కేఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి





**మహేశ్వరం, ఫిబ్రవరి 25,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంహర్షగూడ వాస్తవ్యులు ఇస్లావత్ సురేష్ ,ఇస్లావత్ పంతు నాయక్ రామవత్ మహేష్ కలిసి తుక్కుగూడ మంఖాల్ చౌరస్తా సమీపంలో పల్లె రుచులు అండ్ కేఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్ కార్యక్రమానికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబిత ఇంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి అనంతరం వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జె.రవి నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## సీసీ రోడ్లు పనులు పరిశీలించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్



**ఉప్పల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** రామంతపూర్ డివిజన్ ఇంద్రనగర్ మజీద్ గల్లి సిసి రోడ్ పనులను పరిశీలించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ సిసి రోడ్లో నాణ్యత లోపం లేకుండా చూడాలని కాంట్రాక్టర్లు చెప్పడం జరిగింది దశలవారీగా రామంతపూర్ లో మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సమస్యలన్నీ పరిష్కారం చూపుతానని అన్నారు ఈ కార్యక్రమంలో మస్జీద్ ఈ రెహమాన్ అధ్యక్షులు మొహమ్మద్ ఫరీద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూస సత్తయ్య బెస్త భాస్కర్ ఆదినారాయణ గౌడ్ ఎరవ అశోక్ మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ మహమ్మద్ జిక్రియా మహ్మద్ షకీల్ అబ్దుల్ మతిన్ మహమ్మద్ నయీమ్ కేబుల్ అశోక్ మమ్మద్ ఖదీర్ మహమ్మద్ అను రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

## మరో రెండేళ్లు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



**ఉప్పల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా రెండోసారి నియమితులైన కే శ్రీనివాస్ రెడ్డిని టియూడబ్ల్యూజే - ఐజేయు మేడ్చల్ జిల్లా తరపున రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి హెచ్ యుజె అధ్యక్షుడు శిగా శంకర్ లు ఆయనను కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటర్ పరీక్షల హంగామా,,

- మల్కాజిగిరి నియోజకవర్గంలో పకడ్బందీగా పరీక్షలు
- ప్రశాంత వాతావరణంలో మొదటి పరీక్ష పూర్తి



**అల్వాల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని అల్వాల్, మల్కాజ్గిరి ప్రాంతాల్లో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం నుండే విద్యార్థుల సందడి కనిపించింది. పరీక్షా కేంద్రాల లోపలికి వెళ్లే ప్రతి విద్యార్థిని సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హాల్ టికెట్లను పరిశీలించిన తర్వాతే లోపలికి అనుమతించారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులపై నిషేధం ఉండటంతో, గేటు వద్దే విద్యార్థుల తనిఖీలను కఠినతరం చేశారు. 9:00 గంటలకు పరీక్ష ప్రారంభం కాగా, విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు.?పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. పరీక్ష ?కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్ష కేంద్రాల?సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. ?పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యం ఉండేలా చూశారు. అలాగే విద్యార్థుల కోసం సురక్షితమైన త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అస్వస్థతకు గురయ్యే విద్యార్థుల కోసం ప్రథమ చికిత్స కిట్లు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు తమ ఇంటర్ మొదటి పరీక్షను పూర్తి చేశారు.



# కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల దందా





**- సీజ్ నాటకమా? జోనల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారా?**

**కాప్రా, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** ఉప్పల్ జోన్ పరిధిలోని కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం, కొంతమంది అధికారుల అవినీతి కారణంగా చట్టాల అమలు ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెండుసార్లు సీజ్... మళ్లీ అదే నిర్మాణం!**

పద్మశాలి టౌన్‌షిప్ సమీపంలోని భావన ఋషి ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మాణం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారు. కాప్రా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది సీజ్ చేసినప్పటికీ, కొద్ది రోజులకే మళ్లీ పనులు ప్రారంభమయ్యాయి. ఇదే విషయంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది .స్థానికుల ఆరోపణల ప్రకారం, సెక్షన్ ఆఫీసర్ స్థాయి అధికారులు సీజ్ చర్యలను కేవలం తూతూ మంత్రంగా అమలు చేసి, తర్వాత వాటిని తొలగించేందుకు సహకరిస్తున్నారని చర్చ జరుగుతోంది. అక్రమ నిర్మాణదారులు “అధికారులను మేనేజ్ చేశాం” అంటూ బహిరంగంగా చెప్పుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదుట కమర్షియల్ నిర్మాణం**

చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మితమవుతున్న భారీ కమర్షియల్ భవనానికి పలుమార్లు సీజ్ చర్యలు తీసుకున్నప్పటికీ, పనులు ఆగకపోవడం గమనార్హం. అధికారులు సీజ్ చేసిన షట్టర్లను తొలగించి తిరిగి నిర్మాణం కొనసాగించడం వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని ప్రజలు అంటున్నారు.

**ఈసీ నగర్‌లో ప్రజావాణి ఫిర్యాదులు ఫలితం లేకుండా...**

చర్లపల్లి ప్రధాన రహదారి ఈసీ నగర్‌లో ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా వెలుస్తున్న అక్రమ సెల్లార్ నిర్మాణంపై ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా, అనేక పత్రిక కథనాలు వచ్చిన స్పందన లభించకపోవడంలో ఆంతర్యం ఏమిటోనని స్థానికులు ఆరోపిస్తున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక లోపాయికారి ఒప్పందాలు పెద్ద మొత్తంలో ఉన్నాయని? అని ప్రశ్నిస్తున్నారు.

**దమ్మాయిగూడలో భారీ సెల్లార్ నిర్మాణం..**

దమ్మాయిగూడ ప్రధాన రహదారిపై పద్మశాలి టౌన్‌షిప్ పక్కన కొనసాగుతున్న భారీ సెల్లార్ నిర్మాణంపై కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటితో లోపాయి కారి ఒప్పందాలు రహస్యంగా కుదురాయ అన్న అనుమానాలకు వ్యక్తమవుతున్నాయి?పద్మశాలి టౌన్షిప్ లో బహుళ అంతస్తు నిర్మాణాలు గతంలో సీజ్ చేసిన నిర్మాణాలకే మళ్లీ అనుమతులు లేకుండా





రాజకీయ నాయకుల అండదండలతో, అధికారుల కను సన్ననలో పనులు శరవేగంతో సాగుతున్నాయి. ఇంత జరిగినా కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగం మౌనంగా ఉందంటే వారికి ఎంత పెద్ద మొత్తంలో ముడుపులు అందాయో ఇట్టే తెలుస్తుంది?

**ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న ప్రజలు..**

కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే జిల్లా అడిషనల్ కలెక్టర్ సహా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ చట్టాల అమలు కఠినంగా చేయాలని కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజల విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు అధికార యంత్రాంగం స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ప్రశ్నించినందుకు సాయి కిషోర్ పై ఓ వర్గానికి చెందిన యువకులు దాడి చేస్తారా

- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి.
- సాయి కిషోర్ ను పరామర్శించిన
- మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 25,(ప్రజా జ్యోతి)** నాగోల్ లోని మొబైల్ రిపేర్ సెంటర్ నిర్వాకుడు ఖదీర్ నిన్న రాత్రి వినియోగదారుడైన సాయి కిషోర్ తన మొబైల్ రిపేర్ సమయానికి చేయనందున ప్రశ్నించినందుకు సదరు నిర్వాకుడు ఖదీర్ సాయి కిషోర్ పై రాడ్డులతో దాడికి పాల్పడ్డాడు అడ్డు వచ్చిన సాయి కిషోర్ స్నేహితుల పైన విచక్షణ రహితంగా దాడులు చేశాడు. ఈ దాడిలో సాయి కిషోర్ చేతికి, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సాయి కిషోర్ ను దగ్గర్లో ఉన్న పవన్ సాయి ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఈరోజు పవన్ సాయి ఆస్పత్రికి చేరుకొని సాయి కిషోర్ ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఇలాంటి దాడులు పెరిగిపోతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. సాధారణంగా ప్రశ్నించినందుకే ఒక యువకుడిపై రాడ్లతో దాడి చేయడం అంటే రాష్ట్రంలో చట్టవ్యవస్థ ఎలా పనిచేస్తోందో స్పష్టమవుతోందన్నారు. కొన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందనే భావన ప్రజల్లో పెరుగుతోందని, దాని ఫలితంగానే ఇలాంటి ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని విమర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్ యాదవ్, బీజేవైఎం నాయకులు పరామర్శించారు.

# ఇందిరమ్మ ఇండ్లతో.. నెరవేరిన నిరుపేదల సొంతింటి కల

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం బండకుంట, ధన్సింగ్ తాండలలో ఇందిరమ్మ ఇండ్లను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచిల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు యాదవ్, సీ డీ తాండ సర్పంచి ముడావత్ గబ్రు, మాజీ సర్పంచి రాజు నాయక్, ఉప సర్పంచి రవీందర్ నాయక్, నర్సప్పగూడ మాజీ సర్పంచి కావాలి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లి కుమార్ గౌడ్, బీసీ సంగం మండల అధ్యక్షుడు తోట మహేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, నేతలు తులసీరామ్ నాయక్, రవీందర్ నాయక్, విజయ్ నాయక్, రవీందర్ గౌడ్, జింకల జంగయ్య, జ్ఞానేశ్వర్, వెంకటేష్ గౌడ్, శ్రీను నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# రామన్నగూడ వాసి శ్రావణ్ కుమార్‌కు డాక్టరేట్



## - ప్రకటించిన బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం

**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణ పరిధిలోని రామన్నగూడకు చెందిన పెద్దొళ్ల శ్రావణ్ కుమార్ తెలుగు విభాగంలో డాక్టరేట్ సాధించాడు. ఈ మేరకు బుధవారం బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, శ్రావణ్ కుమార్ డాక్టరేట్ సాధించినట్లు ప్రకటించింది. 'భవానీ దేవి కథలు - మానవీయత' అనే అంశంపై బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ చల్ల శ్రీరామచంద్ర మూర్తి పర్యవేక్షణలో శ్రావణ్ కుమార్ డాక్టరేట్ పరిశోధన పూర్తి చేశాడు. పరిశోధనకు సంబంధించిన చీఫ్ ఎగ్జామినర్‌గా కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీదేవి, శ్రావణ్ కుమార్‌కు వైవా నిర్వహించిన అనంతరం అతనికి డాక్టరేట్ ప్రధానం చేసేందుకు అంగీకరించారు. అత్యున్నత డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు అధ్యాపకులు, గ్రామస్తులు శ్రావణ్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. తన పరిశోధనకు ప్రొఫెసర్లు, అధ్యాపకులు, తల్లిదండ్రులు సహకారం ఉందని డాక్టరేట్ గ్రహిత శ్రావణ్ కుమార్‌కు తెలిపారు.

# జాతర మల్టీ చుసినె రెస్టారంట్ ప్రారంభోత్సవం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 25,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఎన్ డి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ వారి జాతర మల్టీ చుసినె రెస్టారంట్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, గ్రామ యువకులు కృష్ణా నాయక్, రాజేందర్ నాయక్, మైపాల్ నాయక్,వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వం కలిసిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ లో భాగమైన.... నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతన కమిషనర్ గా నియమించబడిన గుమ్మల శ్రీజన ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం నియోజకవర్గ పరిధిలోని సమస్యలు, చేపట్టాల్సిన చర్యలపై అలాగే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా కూలంకుషంగా చర్చించారు. కూకట్ పల్లి కూడలి వద్ద రానున్న ఫ్లై ఓవర్... చెరువుల సుందరీకరణ... జే ఎన్ టీ యూ వద్ద రోడ్డు విస్తరణ మరియూ ఫ్లై ఓవర్ ప్రణాళికలు అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. సమావేశం అనంతరం కమిషనర్ గారు మాట్లాడుతూ త్వరలో జోనల్ మరియు సర్కిల్ స్థాయిలో తమతో పాటు అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతీ సమస్యకు పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# చేవెళ్ల కమిషనర్‌ను కలిసిన కౌన్సిలర్లు

## - వార్డుల సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ల వినతి



**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ, 10 వ వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, 12వ వార్డు కౌన్సిలర్ అత్తెలి మనీషా అనంత్ రెడ్డి, బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే రత్నం, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశంతో పాటు మేనేజర్ నరేందర్, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, 15 వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజ ఆగి రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల మెరుగుదల, ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కౌన్సిలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ వైభవరెడ్డి, మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గణేష్, పాల్గొన్నారు.

# కాప్రా ప్రెస్ క్లబ్‌కు నూతన నాయకత్వం..

## ,- అధ్యక్షుడిగా మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక..



**కాప్రా, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)** కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం టీఎస్ఐఐసీ కాలనీలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల ఐక్యతను ప్రతిబింబిస్తూ జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా మెరుగు చంద్రమో హన్, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారిగా రామచంద్రమూర్తి బాధ్యతలు స్వీకరించారు.

**కమిటీ వివరాలు**

కమిటీ సలహాదారులుగా ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దిలీప్ కుమార్, యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు నియమితులయ్యారు.సంయుక్త కార్యదర్శులుగా డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు.కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, గోవిందు కుంట్ల ఆంజనేయు లు, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణలను ఎన్నుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంఈ సందర్భంగా అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ప్రధాన



కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరలో కొత్త సభ్యులకు సభ్యత్వ పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పలువుల పవన్, సింగం రాజు, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, వెంకటాపురం రవి, మోహన్ రెడ్డి, హుస్సేన్, పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అభినందనల వెల్లువ..**

నూతన కమిటీకి పలువురు రాజకీయ, సామాజిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్ రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, బీజేపీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్, సీనియర్ నాయకులు కనుకుల రజినీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, నాయకులు ఎస్ఎ. రహీమ్ తదితరులు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక స్థానిక జర్నలిస్టుల్లో ఉత్సాహాన్ని నింపింది. కొత్త నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని సభ్యులు ఆకాంక్షిస్తున్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

## -ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఉద్యమకారులు



**తాండూరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :-** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని పలువురు ఉద్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బుధవారం రోజు ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పెద్ది రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సోమవారం తెలంగాణ హైకోర్టు 8 వారాల లోపు ఉద్యమకారులను ఆదుకోవడంతోపాటు 250 గజాల ఇంటి స్థలం,పెన్షన్, తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని తీర్పు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇట్టి తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అమలు చేయాలని తాండూర్ ఉద్యమకారుల తరపున ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చి మన హక్కులను సాధించేవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు ఫెరోజ్ ఖాన్, సభ్యులు సంజయ్ గౌడ్, కేశవులు, జిలాని, వాజిద్, బంటారం భద్రేశ్వర్, మల్లేష్,ప్రకాష్ గౌడ్, శ్రీను లక్ష్మణ్, వెంకట్,రాములు లక్ష్మణ్ లు ఉన్నారు.

# బ్యాంకులలకు కేటాయించిన రుణ లక్ష్యాలు అధిగమించాలి

## - వికారాబాద్‌లో బ్యాంకర్లకు అదనపు కలెక్టర్ సుధీర్ దిశానిర్దేశం




**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి):** జిల్లాలో బ్యాంకులకు కేటాయించిన రుణ లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ బ్యాంకర్లు పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద కొత్త ఖాతాలు ప్రారంభించేందుకు డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, ఆర్బీఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం హర్ష రఘురాం, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి అంగన్వాడీ కేంద్రాలకు సర్పంచ్ చైర్‌పర్సన్‌గా శ్రీవాణి బాధ్యతలు

## -వివిధ కమిటీల ఏర్పాటు సమన్వయంతో సేవలు అందించాలనే లక్ష్యం

**యాలాల (ఫిబ్రవరి 25) ప్రజా జ్యోతి**మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు గ్రామ సర్పంచ్‌ను అంగన్వాడీ కేంద్రాల చైర్‌పర్సన్‌గా నియమిస్తూ కొత్త కమిటీలను ఏర్పాటు చేశారు.గ్రామస్థాయి పర్యవేక్షణతో పాటు పిల్లలు, గర్భిణీలు,బాలింతలకు మెరుగైన సేవలు అందించడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించగా, అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్,మహిళా సంఘాల ప్రతినిధులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రుల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.కమిటీ ప్రధాన బాధ్యతలు పిల్లలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదో లేదో పర్యవేక్షణగర్భిణీలు,బాలింతలకు ప్రభుత్వ పథకాల అమలు పరిశీలన కేంద్రాల హాజరు,శుభ్రత,మౌలిక వసతుల తనిఖీఅవసరమైన మరమ్మతులు, వసతులపై గ్రామ సభలో చర్చించి చర్యలు తీసుకోవడంఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా



పని చేయాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘాల ప్రతినిధులు కూడా కమిటీల ద్వారా సేవలు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామస్థాయి పర్యవేక్షణతో అంగన్వాడీ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని అధికారులు తెలిపారు.

# మాటిచ్చా మాట నిలబెట్టుకున్న

## -నేటి నుంచి నవాంధ్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు ఆపుటకు అనుమతి

## -ప్రధానమంత్రి రైల్వే మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన

## -ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**బషీరాబాద్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని (నవాంధ్గి) రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలుగురువారం ఆపుటకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఎలక్షన్ టైం లో నవాంధ్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు ఆపుటకు మాట ఇచ్చా మాట నిలబెట్టుకున్నాను అని అన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా పుట్టినరోజు ఒకరోజు ముందుగానే ఇట్టి వార్త తెలిసిన వెంటనే నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నో రోజుల నుంచి ప్రయత్నించిన పలం ఈరోజు నెరవేరిందని, ఈ నిర్ణయం వల్ల నవాంధ్గి, బషీరాబాద్ మండలం పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడతాయని



విద్యార్థులకు, ఉద్యోగులు, వ్యాపారులకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేరినందుకు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే స్టాప్ ప్రారంభం ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. హుబ్లీ ఎక్స్ప్రెస్ ను శుక్రవారం ఎంపీ జెండా ఊపి ప్రారంభిస్తామని అన్నారు.నవాంధ్గి రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలు ఆపినందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రైల్వే మంత్రికి బషీరాబాద్ మండలం ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారత రాజ్యాంగంపై సంక్షిప్త విశ్లేషణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

## -భావి తరాలకు ఎంతగానో ఉపయోగకరం

## -డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వసంత కుమారి



**తాండూరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు భారత రాజ్యాంగం సంక్షిప్త విశ్లేషణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి సదస్సులో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి రాజు భారత రాజ్యాంగం పై అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగంపై అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.విద్యార్థులు చదువులో రాణిస్తూనే వ్యక్తిగత జీవితాన్ని కొనసాగించడం కోసం మంచి పరిజ్ఞానం కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో రాణిస్తూ మంచి ప్రయోజకులు అవ్వాలన్నదే మా లక్ష్యం అని చెప్పారు. భారత రాజ్యాంగం రూపకల్పన రాజ్యాంగంలో ఉన్న అనేక అంశాలను తెలుసుకోవలసిన అవసరం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ వసంతకుమారి, వైస్ ప్రిన్సిపల్ ఎస్ లక్ష్మణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ మహేందర్ రెడ్డి,ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డాక్టర్ కిషన్, సంగమేశ్వర్ ,నారాయణ, కళాశాల అధ్యాపక బృందం ఉన్నారు.

